గంగారం: ఆశ్రమ పాఠశాలలో ఓటు వేసి సిరాగుర్తు చూపుతున్న పట్టభద్రులు

డోర్నకల్: ఓటింగ్ సరళిని పరిశీలించి వస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

తొర్రూరు: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

జిల్లా కేంద్రంలో ఓటు వేసేందుకు బారులుదీరిన పట్టభద్రులు

పట్టభద్రుల పోలింగ్ ప్రశాంతం

- జిల్లాలో సాయంత్రం 4 గంటల వరకు 69.52 శాతం నమోదు
- ఉదయం నుంచే బారులు తీరిన గ్రాడ్యుయేట్లు
- ప్రశాంతంగా ముగియడంతో ఊపిరిపీల్చుకున్న అధికారులు

జిల్లా కేంద్రలో ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి దంపతులు

మహబూబాబాద్ పట్టణంలో..

మహబూబాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ): జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. 18 మండలాల పరిధిలో 36 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 34,933 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా సాయంత్రం 4 గంటల వరకు 69.52శాతం పోలింగ్ నమోదైంది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు దంపతులు, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దంపతులు, మహబూబాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే మురళీనాయక్ దంపతులు, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, చిన్నగూడూరు మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, తొర్రూరులో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, ఉదయం నుంచే ఓటర్లు క్యూ కట్టారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పా టు చేసిన పోలింగ్ బూత్ నంబర్ 178లో ఎన్నికల విధులు నిర్వరిస్తున్న ఎస్‌కే అహ్మద్‌పాషా అస్వస్థతకు గురికావడంతో అతడిని 108 వాహనంలో జిల్లా వైద్యశాలకు తరలించారు. మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఉపఎన్నిక ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు. నర్సింహులపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 165, 166, రెండు పోలింగ్ కేంద్రాల్లో 1,177 మంది ఓటర్లకు గాను, 876 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 74.42 శాతం పోలింగ్ నమోదైనట్లు సెక్టార్ అధికారి రామకృష్ణ తెలిపారు. చిన్నగూడూరు మండలంలో 541 మంది పట్టభద్రులు ఉండగా, 376 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నెల్లికుదురు మండలంలో 2,014 మంది ఓటర్లు ఉండగా, 1,448 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 71.89 శాతం పోలింగ్ నమోదైనట్లు సెక్టోరియల్ ఆఫీసర్ తెలిపారు. కురవి జడ్పీ హైస్కూల్‌లో 185వ పోలింగ్ కేంద్రంలో 936 మంది ఓటర్లకు 710 మంది, 186వ కేంద్రంలో 904 మందికి గాను 660మంది, సీరోలు మండల కేంద్రంలోని 194 పోలింగ్ కేంద్రంలో 817 మందికి 601 మంది తమ ఓటు వేశారు. ఇనుగుర్తి మండలంలో 680 మంది ఓటర్లు ఉండగా, 510 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. డోర్నకల్ మండలంలో 2,027 మంది ఓటర్లుండగా, 1,509 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 74.44 శాతం పోలింగ్ నమోదైంది. గూడూరు మండలంలోని 1,938 ఓటర్లుండగా, 1,397 మంది ఓటు వేశారు. 72 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆర్ఐ మల్లయ్య తెలిపారు. కొత్తగూడ మండలంలో 1,061 మంది ఓటర్లు ఉండగా, 795 మంది ఓటు వేసినట్లు అధికారులు తెలిపారు. గార్ల మండలంలో 1,946 మంది ఓటర్లుండగా 1,347 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 69.21 పోలింగ్ శాతం నమోదైంది. బయ్యారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో రెండు పోలింగ్ బూత్‌లో 1725 మంది ఓటర్లకు గాను 1,225 మంది ఓటు హక్కును వినియెగించుకున్నారు. 70.04 శాతం పోలింగ్ నమోదైంది. మహబుబాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు తన ఓటు హక్కును జిల్లా పరిషత్ పాఠశాలలో వినియోగించుకున్నారు. తొర్రూరు మండలంలో మొత్తం 4,427 ఓట్లు ఉండగా, 3,334 ఓట్లు పోలైనట్లు తహసీల్దార్ వినోద్ తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి తొర్రూరులో ఓటు హక్కు వినియోగించుకున్నారు. గంగారం ఏజెన్సీ మండలంలో 413 మంది ఓటర్లు ఉండగా, 330 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. దంతాలపల్లి మండలంలోని 1352 మంది పట్టభద్రులుండగా 993మంది ఓటు వేశారు. 73.4 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. కేసముద్రం మండలంలో 2,354 మంది పట్టభద్రులుండగా, 1,726 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 73 శాతం పోలింగ్ నమోదైంది. కాగా కోరుకొండపల్లికి చెందిన మేడి రమేశ్ అనే వ్యక్తి ఓటు గల్లంతుకావడంతో ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశాడు. పరిశీలించిన ఆర్డీవో 481 సీరియల్ గల తన ఓటును సూర్యాపేటలో వినియోగించుకున్నట్లు ఉందని తెలుపడంతో రమేశ్ పోలింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయాడు. పెద్దవంగర మండలంలో 1348 ఓటర్లు ఉండగా, వెయ్యి మంది ఓటు వేశారు. 74.18 పోలింగ్ నమోదైంది.

మహబూబాబాద్ పట్టణంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు బారులుదీరిన పట్టభద్రులు

మహబూబాబాద్‌లోని కేంద్రంలో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నర్సింహులపేట: ఓటు వేసి సిరా గుర్తును చూపుతున్న గ్రాడ్యుయేట్లు

నెల్లికుదురు: 167 పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు బారులుదీరిన పట్టభద్రులు

తొర్రూరు: జిల్లా పరిషత్ స్కూల్‌లో బారులు తీరిన ఓటర్లు

కేసముద్రం: ఓటు వేసిన దివ్యాంగుడు వెంకటేశ్వర్లు

ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీ చైర్‌పర్సన్ బిందు, యువతి

డోర్నకల్: ఓటు వేసేందుకు దివ్యాంగురాలిని వీల్ చైర్‌లో తీసుకెళ్తున్న సిబ్బంది

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్లు పోయినవి

అన్నమనేని అప్పారావు, S/o. దేవేందర్ రావు, R/o. గ్రా.: చెన్నారం, మం. వర్ధన్నపేట, Doc. No. 87/2006, వ్యవసాయ భూమి SRO వర్ధన్నపేట, గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్లు చెన్నారం నుండి వర్ధన్నపేటకు వెళ్లే మార్గ మధ్యలో పోయినవి. దొరికినవారు సంప్ర. 9652605579

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

WANTED

★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

తాగునీటి సమస్యను పరిష్కంచాలి


ఆర్ఐకి వినతిపత్రం ఇస్తున్న ఎస్సీ కాలనీ వాసులు

నెల్లికుదురు, మే 27 : తాగునీటి సమస్యతో తల్లాడుతున్నామని, వెంటనే పరిష్కరించాలని మేచరాజుపల్లి ఎస్సీ కాలనీవాసులు వెంకటసోములు, ఉప్పలయ్యతోపాటు పలువురు గ్రామస్తులు అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్ కార్యాలయంలో ఆర్ఐకి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఎస్సీకాలనీలో సుమారు 300 కుటుంబాలు, 600 మంది జనాభా ఉందని, తాగునీటి కోసం ప్రభుత్వం గ్రామ శివారులోని తూర్పు చెరువులో బావిని తవ్వించిందన్నారు. వేసవిలో బావి ఎండిపోవడంతో తాగునీటి కోసం ఇబ్బందిపడుతున్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఓ వ్యక్తి తాగునీటికి బావికి 10 మీటర్ల దూరంలోనే వ్యవసాయ బోరు వేయించాడని, దీంతో భవిష్యత్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేచరాజుపల్లి ఎస్సీ కాలనీవాసులు అశోక్, యాకయ్య, వెంకటేశ్వర్లు, ఐలయ్య, పద్మ, ఎల్లమ్మ, కొమురమ్మ, కేత, మమత, హైమ, దేవేందర్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న రవి

మహబూబాబాద్ రూరల్, మే 27 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరుసగా వచ్చిన ఎన్నికల నేపథ్యంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందలేదని, కాంగ్రెస్ అమలు చేసిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ చాలా చోట్ల అమలు కావడం లేదన్నారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య తక్కువగా ఉండడంతో మహిళలు ఇబ్బందిపడుతూ కండక్టర్లలతో తరచూ గొడవ పడుతున్నారని అన్నారు. ప్రతి వ్యవసాయ కూలీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్లాకంటి సూర్యం, వెంకటేశ్వర్లు, రంగయ్య, బాలు మధు, భాస్కర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బంధం చెరువు లూటీ

కురవి(సీరోలు), మే 27 : సీరోలు మండలం ఉప్పరిగూడెం గ్రామంలోని బంధం చెరువును సోమవారం జనం లూటీ చేశారు. ఉప్పరిగూడెంలోని బంధం చెరువులో మత్స్యకారులు చేపలు పట్టడం పూర్తి కాలేదు. అయినప్పటికీ చుట్టుపక్కల ఉన్న తండాలు, గ్రామాల ప్రజలు బంధం చెరువులోకి దిగి లూటీ చేశారు. చెరువులో జనజాతరను తలపించింది. దీంతో మత్స్యకారులకు తీరని నష్టం వాటిల్లింది. సీరోలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని ఉప్పరిగూడెం సొసైటీ సభ్యులు ఉపేందర్, కొప్పెర రామన్న తెలిపారు.

చెరువులో చేపలు పడుతున్న ప్రజలు

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

సురేశ్ (ఫైల్)

నర్సింహులపేట, మే 27: కుటుంబ కలహాలు, భార్య కాపురానికి రాకపోవడంతో మనస్తాపం చెంది ఒకరు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో సోమవారం జరిగింది. ఎస్సై సతీశ్ కథనం ప్రకారం.. మండలంలోని కౌసల్యదేవిపల్లి శివారు, రూప్లాతండాకు చెందిన బానోత్ సురేశ్ (27)కు తన భార్య విజయకు మధ్య కొద్ది రోజులుగా గొడవలు జరుగుతుండడంతో పుట్టింటికి వెళ్లింది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన సురేశ్ ఆదివారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని వైద్యశాలకు తరలించారు. సురేశ్‌కు భార్య, కుమార్తె ఉన్నారు.

గుండెపోటుతో కళాశాల ప్రిన్సిపాల్ మృతి

ప్రభాకర్(ఫైల్)

తొర్రూరు, మే 27 : తొర్రూరు మండల పోపా అధ్యక్షుడు, దేవరుప్పుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ సోమవారం గుండెపోటుతో మృతి చెందా రు. ప్రభాకర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడుగానే కాకుండా సమాజపరంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొర్రూరు మండల పోపా అధ్యక్షుడిగా పేద విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేశారు. పేద విద్యార్థుల కోసం విరాళాలు సేకరించి ఉన్నత చదువులకు కృషి చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పద్మశాలి పెద్దలు ప్రార్థించారు.

విజయ్ సేన్ సేవలు అభినందనీయం

డోర్నకల్, మే 27: రిటైర్డ్ పీఈటీ విజయ్ సేన్ సేవలు అభినందనీయమని పూర్వ విద్యార్థి (శిష్యుడు) డాక్టర్ విత్తనాల సుధాకర్ అన్నారు. ఇటీవల వల్లభనేని విజయ్‌సేన్ మృతి చెందగా సోమవారం పూర్వవిద్యార్థులు రైల్వే సంఘ్ కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించారు. విజయ్ సేన్ చిత్రపటానికి నివాళులర్పించారు. రమేశ్, వెంకటి, బాజీ షాహీద్, కనకరాజు, బషీర్, నరేశ్, నగేశ్, శ్రీనివాస్, వీరభద్రం పాల్గొన్నారు.

నీతి, నిజాయితీ ఉన్న నాయకుడికే పట్టంకట్టాలి

ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు

ఓటు వేసి సిరా గుర్తు చూపుతున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్, మే 27 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఎమ్మెల్సీ ఉపఎన్నికలో నీతి, నిజాయితీ ఉన్న నాయకుడికే పట్టం కట్టాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకొని మాట్లాడారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లను పరిశీలిస్తే ప్రస్తుతం ఓట్లు తక్కువగా ఉన్నాయన్నారు. గతంలో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో దాదాపు 5 లక్షల ఓట్లు ఉన్నాయని, ప్రస్తుతం గ్రాడ్యుయేట్లు తమ ఓటు హక్కును ఎన్‌రోల్ చేసుకునేందుకు ముందుకు రాలేదని, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. వేలు ముద్ర వేసే ఓటర్లే నేడు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేస్తున్నారని, పట్టభద్రులు ఇలా చేయడం ప్రజాస్వామ్యానికి భంగం వాటిల్లుతుందని వివరించారు. ఇప్పుడున్న ఉద్యోగులు, గ్రాడ్యుయేట్లను పరిశీలిస్తే దాదాపుగా 8 లక్షల ఓట్లు ఎన్‌రోల్ చేసుకోవాల్సి ఉందన్నారు. వన్యప్రాణి సంరక్షణ సమితి మాజీ కో ఆర్డినేటర్ బానోత్ రవికుమార్, మంగళంపల్లి కన్న, పుచ్చకాయల రామకృష్ణ ఉన్నారు.

వైద్యులు నిత్యం అందుబాటులో ఉండాలి

నెల్లికుదురు పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో కళావతీబాయి

- డీఎంహెచ్‌వో కళావతీబాయి
- నెల్లికుదురు పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ

నెల్లికుదురు, మే 27: వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందజేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతీబాయి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖాన నిర్వహణ, ఓపీ, స్టాక్ రికార్డులను పరిశీలించారు. దవాఖానలో ఇప్పటి వరకు ఎన్ని ప్రసవాలు చేశారు...? రోజుకు ఎంతమంది చికిత్స కోసం వస్తున్నారు..?, మందులు అందుబాటులో ఉన్నాయా..? తదితర విషయాలను మండల వైద్యాధికారి వంశీకృష్ణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. ప్రజలు ప్రైవేటు దవాఖానలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోవద్దని, ప్రభుత్వ వైద్యశాలల్లోనే నాణ్యమైన మందులు, మెరుగైన చికిత్స అందుతున్నదన్నారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తొర్రూరు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్, ఎన్‌సీడీ పీవో నాగేశ్వర్‌రావు, డాక్టర్ విజయ్, శ్రావణి, పాల్గొన్నారు.

తల్లి హఠాన్మరణం

- అనాథగా మారిన కూతురు
- అంత్యక్రియలు చేసిన జీపీ కార్మికులు, బంధువులు

శశిరేఖ(ఫైల్)

కురవి, మే 27 : చెల్లెలు ఇంటికి వెళ్లిన ధర్మవరపు శశిరేఖ(62) హైదరాబాద్ నుంచి ఆటోలో కురవికి వస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందింది. దీంతో ఆమె సాదుకుంటున్న కూతురు అనాథగా మారిన ఘటన సోమవారం కురవిలో విషాదం నింపింది. వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మవరపు శశిరేఖ భర్త రామస్వామి 25 ఏళ్ల కిందట మృతి చెందాడు. అప్పటి నుంచి ఆమె ఒంటరిగా కురవిలోనే రోడ్డు పక్కన గుడిసె వేసుకుని జీవిస్తుంది. కొన్నేళ్ల క్రితం మానస అనే పాపను తెచ్చుకుని సాకుతున్నది. మానస ప్రస్తుతం కురవి హైస్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న ది. వారం రోజుల క్రితం తన బిడ్డతో కలిసి శశిరేఖ హైదరాబాద్‌లో ఉంటున్న చెల్లె వద్దకు వెల్లింది. ఆదివారం రాత్రి జ్వరం రావడంతో ఆటోలో అక్కడి నుంచి కురవికి వస్తుండగా, తిరుమలగిరి-కొడకండ్ల గ్రామాల సమీపంలో మార్గమధ్యంలో ఆదివారం రాత్రి తెల్లవారుజామున (సోమవారం) ఆటోలోనే శశిరేఖ ప్రాణాలు విడిచింది. మృతదేహాన్ని అదే ఆటోలో కురవికి తీసుకొచ్చారు. బంధువులు కురవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కురవి ఎస్సై గోపి కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ జనరల్ వైద్యశాలకు మృతదేహాన్ని కురవి జీపీ ట్రాక్టర్‌లో తరలించారు. అదే ట్రాక్టర్‌లో మృతదేహాన్ని కురవిలోని ఆమె ఇంటికి తీసుకొచ్చారు. సాదుకున్న తల్లి శశిరేఖ మృతి చెందడంతో కూతురు మానస అనాథగా మారింది. జీపీ కార్మికులు, బంధువుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు.